క్లుప్తంగా

విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

పద్మభూషణ్ సేనాపతి క్రిస్ గోపాలకృష్ణన్



మంగళగిరి: విద్యార్థులు కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పద్మ భూషణ్ సేనాపతి క్రిస్ గోపాల్ కృష్ణన్ తెలిపారు. మంగళవారం గుంటూరు జిల్లా నీరుకొండ గ్రామంలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 1800 మంది విద్యార్థులకు డిగ్రీలు, 18 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. ముఖ్య అతిథిగా సేనాపతి క్రిస్ గోపాలకృష్ణన్, గౌరవ అతిథిగా స్విగ్గీ కంపెనీ సీఈఓ రోహిత్ కుమార్, యూనివర్సిటీ వ్యవస్థాపక చాన్సలర్ డాక్టర్ టీఆర్ పారివేందర్ విద్యార్థులకు సూచనలు చేశారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ మనోజ్ కుమార్ అరోరా అధ్యక్షతన జరిగిన సమావేశంలో కులపతి డాక్టర్ పి.సత్యనారాయణన్, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, డీన్లు డాక్టర్ వినాయక్, విష్ణురథ్, సివి టామి, భరధ్వాజ్, అనూప్‌సింగ్, రేవతి బాలకృష్ణన్, పంకజ్ రాయ్,ఫెర్నాండజ్, సుమ, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

నేడు 3 వేల మందికి పులిహోర, వాటర్ ప్యాకెట్లు పంపిణీ

మంగళగిరి: భారీ వర్షాల వల్ల ముంపునకు గురైన ప్రాంతాల్లో లక్ష్మీనృసింహస్వామి ఆలయం ఆధ్వర్యంలో మంగళవారం పులిహోర, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేయనున్నట్లు ఆలయ ఈవో ఎ.రామకోటిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడువేల మందికి పులిహోర, వాటర్ ప్యాకెట్లు సిద్ధం చేయనున్నట్లు వివరించారు.

మణిపాల్ ఆధ్వర్యంలో ఆహారం పంపిణీ



తాడేపల్లిరూరల్ : కృష్ణా పరీవాహక మహానాడును వరద ముంచెత్తడంతో బాధితులకు తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం ఆహారాన్ని పంపిణీ చేశారు.

సహాయక చర్యలు ముమ్మరం

తాడేపల్లి రూరల్: మహానాడు ప్రాంతంలో వైఎస్సార్ సీపీతో పాటు పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు సహాయక చర్యలు అందించారు. వరద నీటిలో ఇంట్లో చిక్కుకుపోయిన బాలింతను మంగళగిరి సీఐ వినోద్ కుమార్ సాహసం చేసి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వైద్యులు వెంటనే పరీక్షలు నిర్వహించారు. తెలుగుదేశం, వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో వరద బాధితులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. సీతానగరం జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పురాణం వెంకటాచార్యులు భోజనం ప్యాకెట్లు అందజేశారు. నులకపేట బిస్మిల్లా చికెన్ సెంటర్ అధినేత ఖదీర్ వెయ్యి మందికి భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.

చరిత్ర మరువని నేత వైఎస్సార్

- సంక్షేమ సారథిగా జనహృదిలో సుస్థిరస్థానం
- వాడవాడలా నీరాజనం పలికిన ప్రజలు
- మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల్లో సేవా కార్యక్రమాలు


మంగళగిరిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్సీ హనుమంతరావు, గంజి చిరంజీవి, దొంతిరెడ్డి వేమారెడ్డి


తాడేపల్లిలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన దొంతిరెడ్డి వేమారెడ్డి

మంగళగిరి/తాడేపల్లి రూరల్/ఫిరంగిపురం : డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చరిత్ర మరువని నేత అని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కొనియాడారు. సోమవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ ఆకురాతి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ హనుమంతరావుతోపాటు, నాయకులు గంజి చిరంజీవి, దొంతిరెడ్డి వేమారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల మనసులో సుస్థిర స్థానం పొందిన నేత వైఎస్సార్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చిల్లపల్లి మోహనరావు, చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి పాలేటి కృష్ణవేణి, పట్టణ విభాగం అధ్యక్షురాలు సంకె సునీత, గుంటి రాజ్యలక్ష్మి


రేపూడి గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


మేడికొండూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు


ఇప్పటంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న లచ్చి తులసీదాస్


జంగంగుంట్లపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

పాల్గొన్నారు.

■ ఆత్మకూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదానం నిర్వహించారు, కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నాయకులు గంజి చిరంజీవి, దొంతిరెడ్డి వేమారెడ్డి, పట్టణ కన్వీనర్ ఆకురాతి రాజేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

■ పెదవడ్లపూడిలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యర్రబాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంపిణీ చేశారు.

■ నవులూరులో పార్టీ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదానం నిర్వహించారు.

■ మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

■ వైఎస్సార్ సీపీ ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి, పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి,


సొలస బస్టాండు వద్ద రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న, కత్తి రేణమ్మ తదితరులు


తాడికొండలో..


గుంటూరులోని మాజీ హోంమంత్రి సుచరిత కార్యాలయంలో..

పాల సోమిరెడ్డి, తాడేపల్లి గేటు సెంటర్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహానాడులో వరద నీరు రావడంతో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకు వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి అల్పాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంగాధర్ పాల్గొన్నారు.

■ తాడేపల్లి దొంతిరెడ్డి అంజిరెడ్డి భవన్‌లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముగ్గు రోడ్డులో ఎస్సీ సెల్ నాయకులు ముదిగొండ ప్రకాష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కూరగంటి ఉదయరాజు పాల్గొన్నారు.

■ తాడేపల్లి రూరల్ ఇప్పటంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు లచ్చి తులసీ దాసు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.

■ ఉండవల్లి పెనుమాకలో వైఎస్సార్ వర్ధంతి జరిగింది. హరిజనవాడ, ఉండవల్లి గ్రామంలో వైఎస్సార్ సీపీ ఉండవల్లి అధ్యక్షులు దంటు గోవర్ధన్ రెడ్డి, కళ్ళం పిచ్చిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ అనిల్, భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు. పెనుమాకలో రెండు చోట్ల వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ దుగ్గిరాల రైలు పేట సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ నాయకులతో కలసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ షేక్ బాజీ, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ సుభాని, జేసీఎస్ కన్వీనర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

■ సంక్షేమ రథసారథి వైఎస్ రాజశేఖరరెడ్డి అని


లాంలో..


ఆత్మకూరు జాతీయ రహదారి వైఎస్సార్ విగ్రహం వద్ద నాయకుల నివాళి


వేమవరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సర్పంచ్ శివకుమారి

జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ చెప్పారు. ఫిరంగిపురంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం వైఎస్సార్ వర్ధంతిని పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం సొలస బస్టాండు సెంటర్, శాంతిపేట, క్రీస్తునగర్ ప్రాంతాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేశారు. రేపూడి, వేమవరం, నుదురుపాడు, మేరికపూడి, 113.తాళ్లూరు, శిరంగిపాలెం, తక్కెళ్లపాడు, పొనుగుపాడు, బేతపూడి గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కె.చిన్నప్పరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, మేడాబాబు, జి.చంద్రం పాల్గొన్నారు.

మేడికొండూరులో..

మేడికొండూరు : డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని మందపాడు, వరగాని, జంగంగుంట్లపాలెం, మేడికొండూరు, విశదల, గుండ్లపాలెం, పేరేచర్ల, డోగిపర్రు తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మేడికొండూరులో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జంగంగుంట్లపాలెంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ మెంబర్ చంటిబాజీ, మాజీ సొసైటీ చైర్మన్ పి.జయరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాజీ, సాంబిరెడ్డి, కిషోర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, జానీ బాష, శ్రీను, గఫార్, జిలానీ పాల్గొన్నారు.

మాజీ హోం మంత్రి కార్యాలయంలో..

తాడికొండ: గుంటూరులోని మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత కార్యాలయంలో జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో విశ్రాంత ఇన్‌కంటాక్స్ కమిషనర్ మేకతోటి దయాసాగర్ పాల్గొన్నారు. వైఎస్సార్ సువర్ణ పాలనను కొనియాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, బత్తుల కిషోర్, కొప్పుల శేష గిరిరావు, శివారెడ్డి, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తాడికొండ, లాం గ్రామాల్లోనూ వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ వంగా పోలారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళి


ఆత్మకూరులో అన్నదానం


పెదవడ్లపూడిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


దుగ్గిరాలలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్ తదితరులు

వరదాయిని ఉగ్రరూపం

- లంక గ్రామాల్లో భయం భయం
- మంతెన సత్యన్నారాయణ రాజు ఆశ్రమం వద్ద లీకేజీ
- తీవ్రంగా శ్రమించి ఎట్టకేలకు పూడ్చివేసిన అధికారులు
- వేలాది ఎకరాల్లో పంట మునక

తాడికొండ: వరదాయిని కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది. లంక గ్రామాలను చుట్టుముట్టింది. ఫలితంగా ప్రజలు అల్లాడుతున్నారు. జలదిగ్బంధంలో చిక్కుకుని హాహాకారాలు చేస్తున్నారు. తుళ్ళూరు మండలంలోని ప్రజలు ఇప్పటికే ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లారు. తుళ్ళూరు పెదలంకలో ప్రజలను ఖాళీ చేయించేందుకు ఆర్డీఓ శ్రీకర్, సీఐ వెంకటేశ్వర్లు స్వయంగా వెళ్ళి అందరినీ ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సాయంతో బోట్లు, హెలీకాప్టర్‌లో సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

■ లంక గ్రామాల్లో గేదెలను బయటకు తీసుకొచ్చే పరిస్థితి లేక పశువుల కాపరులు వాటిని వరదలో వదిలేయడంతో దాదాపు 200కు పైగా పాడి గేదెలు కొట్టుకొనిపోయాయి.

■ కృష్ణానది కరకట్టపై మంతెన సత్యన్నారాయణ రాజు ఆశ్రమం వాటర్ అవుట్ ఫాల్ స్లూయిజ్ వద్ద గేటు వద్ద లీకేజీ ఏర్పడింది. కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆ ప్రాంతాన్ని పరిశీలించి లీకేజీకి మరమ్మతులు చేపట్టినా ఫలితం లేకపోయింది. ఘటనా స్థలాన్ని కలెక్టర్‌తోపాటు ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. 18 గంటల తీవ్రంగా శ్రమించిన అనంతరం బండరాళ్ళు వేసి ప్రవాహాన్ని కట్టడి చేయగలిగారు. కొండవీటి వాగు ఉధృతికి వేలాది ఎకరాలు నీట మునిగాయి. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వరద నీటిలోనే నానుతోంది, హైకోర్టుకు వెళ్ళే రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో మధ్యాహ్నం వరకు న్యాయమూర్తులు, న్యాయవాదులు


చిర్రావూరులో నీట మునిగిన పొలాలను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు జొన్న శివశంకరరావు


మందడం టిడ్కో గృహాల వద్ద వరద నీరు చుట్టుముట్టడంతో స్థానికుల అవస్థలు


వరద బాధితులను పరామర్శిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

రోడ్డుపై వెళ్ళేందుకు ఇబ్బందులు పడ్డారు.

వరద ముంపు ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

తాడేపల్లి రూరల్ : కృష్ణానదీ వరద ముంపు ప్రాంతాల్లో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలిసి సోమవారం పర్యటించారు. మహానాడులో సహాయక చర్యలను జిల్లా అటవీ శాఖ అధికారి మహబూబ్ బాషా ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి అధికారులకు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. మహానాడు కాలనీలో


మహానాడులో వరద బాధితులను పరామర్శిస్తున్న బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి తదితరులు

మూడు వేల కుటుంబాలు, 12 వేల మంది జనాభా ఉంటున్నట్టు వివరించారు. బాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని, గర్భిణులు, వృద్ధులు, మహిళలకు వైద్య సదుపాయం కల్పించామని చెప్పారు. అనంతరం సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలిసి కలెక్టర్ కొల్లిపర మండలంలోని లంక గ్రామాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి ఎఫ్ఏసీ తహసీల్దార్ సతీష్, కొల్లిపర తహసీల్దార్ సిద్ధార్థ, ఎంటీఎంసీ డెప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ముందస్తు సమాచారం లేకపోవడం వల్లే ముంపు

తాడేపల్లి రూరల్: కృష్ణానది వరద ముంపు ప్రాంతాలను వైఎస్సార్ సీపీ ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి, పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి సోమవారం బాధితులను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చి అల్పాహారం అందజేశారు. వీరితోపాటు సీపీఎం పార్టీ నాయకులు జొన్న శివశంకరరావు, వెంకట రెడ్డి, ప్రగతి శీల కార్మిక సంఘం నాయకులు కొండారెడ్డి, వేపచెట్టు శ్రీను ముంపు ప్రాంతాలను సందర్శించి సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద ప్రభావాన్ని గుర్తించడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, ఉదయం వచ్చిన వరదను ప్రజలు గుర్తించి స్థానిక అధికారులకు చెబితే తప్ప తెలియ లేదని, కనీసం ముందస్తు సమాచారం ఉంటే ఇంట్లో ఉన్న సామానులు సర్దుకోవడంతోపాటు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేవారని, అలా చెప్పకపోవడం వల్ల మహానాడును వరద నీరు చుట్టుముట్టిందని, ఇప్పటికీ చాలామంది నివాసాల్లోనే ఉన్నారని, ప్రభుత్వం నివాసాలు మునిగిన వారిని గుర్తించి సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కృష్ణానది వరద ప్రభావం కారణంగా పరిసర ప్రాంతాల్లో పంటపొలాలు నీట మునిగాయని, రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రూరల్ అధ్యక్షులు అమరా నాగయ్య, సొసైటీ మాజీ అధ్యక్షులు మేకల సాంబశివరావు, యస్‌టీ సెల్ నాయకులు చిన్నబోతుల దుర్గారావు, ఉండ్రు కళ్యాణ్, బాజీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


హరిశ్చంద్రపురం గ్రామాన్ని చుట్టుముట్టిన వరద నీరు


కంతేరులో నీట మునిగిన పత్తి పంట


మంతెన ఆశ్రమంలో నీటమునిగిన కార్లు


రామచంద్రాపురం వద్ద రైతులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నేత దొంతిరెడ్డి వేమారెడ్డి తదితరులు